
# సూపర్ ఫైన్ సూపర్ బజార్

## SUPER MARKET

- సి.హెచ్.వి బ్రహ్మానందరావు

క థ



రామారావు ఉదయం వాకింగ్ వెళ్లి ఇంటికి వచ్చాడు. ఏమోయ్ సుజీ! ఒకకప్పు కాఫీ పట్రావోయ్! అన్నాడు కుర్చీలో రిలాక్సవుతు.

కాఫీ తర్వాత తాగుదురుగాని! ముందు బయలుదేరండి! అంది సంచి చేతికిచ్చి

ఈ సంచి దేనికి సుజీ! నిన్ననేగా కూరలు తెచ్చాను! అన్నాడు ఆశ్చర్యంగా

మీరలా నోరు తెరిచి ఆశ్చర్యపోమాకండి! కూరల కెప్పుడన్నా ఇంత పెద్ద సంచిపట్టుకెళ్లారా? అంది.

అయితే ఈ సంచి తీసుకుని ఎక్కడ కెళ్లాలి?

సూపర్ బజార్కండి!

సూపర్ బజార్కా! ఇంత పొద్దున్నే! నీకేమన్నా పిచ్చిపట్టిందా! అన్నాడు అనుమానంగా...

మీరలా అంటారని ఊహించా!

అయినా మొన్ననే గదా నెలకి సరిఫడా సరుకులు తెచ్చాం!

అబ్బ! నేను తెమ్మంది సరుకు కాదండి!

"శ్రీశ్రీ సుప్రసిద్ధుడైన 'రససిద్ధుడు', పాశ్చాత్య కవితా ధోరణుల ప్రభావాలని ఆకళింపుకుని, అనర్ఘమైన, అత్యద్భుతమైన, సిసలైన తెలుగు కవిత్వం అందించిన కవితారాధ్యుడు"

- కె.వి. రమణారెడ్డి, ప్రఖ్యాత రచయిత, విమర్శకులు

కూరలుకాక, సరుకులు కాక ఇంకేమి తేవాలి!
"బియ్యం తేవాలండి! బయట మార్కెట్‌లో కిలో రు 40లు పెట్టి కొనలేకపోతున్నాని బాధపడుతున్నారుగదా! సూపర్ బజార్‌లో సూపర్ ఫైన్ బియ్యం ప్రభుత్వం వారు రు 20లకే ఇప్పిస్తు న్నారుట. తొందరగా వెళ్లండి!"
అలాగా! ఈ విషయం ముందే చెప్పొచ్చుగా!
ఇప్పుడు చెప్పాగా! బయలు దేరండి! అంది విసుగ్గా
ఇప్పుడే వెళుతున్నా! తలుపేసుకో! అని వెళ్లాడు.
రామారావు సూపర్ బజార్ దగ్గరకి వెళ్లేసరికి చాంతాడంత 'క్యూ'కనిపించింది.
ఏమిటి ఈ జనం. మహేష్‌బాబు సినిమా టిక్కెట్‌ల కోసం వచ్చినట్లు వచ్చారు. అనుకున్నాడు.
ఆ 'క్యూ'లో చివర వెళ్లి నిలబడ్డాడు.
ఒకవైపు ఆడవాళ్లు, ఒకవేపు మగవాళ్లు.
ఈ క్యూల్లో నిలబడితే కాళ్లు పీక్కుపోవటం ఖాయం.
క్యూలో నిలబడిన వారు ఎవరూ ఖాళీగా లేరు. ఎవరి పనిలో వారు బిజీగా ఉన్నారు.
మాస్టారు! వాళ్లంతా ఏం చేస్తున్నారు? అన్నాడు ముందున్న వ్యక్తితో
ఆయన అద్దంలో చూసుకుని గడ్డం గీసుకుంటున్నవాడల్లా
వాళ్లంతా సినిమా చూస్తున్నారు! ఏం నువు కూడా చూస్తావా! అన్నాడు కోపంగా.
అంత కోపం ఎందుకండీ!
మరి లేకపోతే ఏంటి? వాళ్లు వాళ్ల దైనందిన కార్యక్రమాలు చేస్తున్నారు.
అబ్బ కదలవాకయ్యా! అద్దంసరిగా కనపడటం లేదు. అన్నాడు.
ఏమయ్యా! నా వీపే మన్నా నీ ఇంట్లో 'బల్ల' అనుకున్నావా! అద్దం తగిలించి ఆనందంగా గడ్డం గీస్కుంటు నన్ను కదల్లొద్దం టావా! ముందా అద్దం తీసెయ్! అన్నాడు.
అంకుల్! అలా గట్టిగా అరవమాకండి! నా హోంవర్క్‌లో తప్పులు వస్తే మేడమ్ పనిష్మెంట్ ఇస్తుంది. అన్నాడు కాన్వెంట్ కుర్రాడు.
ఏరా! ఈ వర్క్ ఇంట్లో చేసుకుని మీ మమ్మీనో, డాడీనో పంపొచ్చుగదా!
ఇంట్లో వంటపని అవాలి గదా! అది పూర్తయ్యాక మా డాడీ కూడా వస్తామన్నారు. ఈ 'సీటు' ఆయనకోసమే!
అదిగో ఆ ఆడాళ్లలైన్‌లో చూడండి! ఆవిడెవరో ఏకంగా స్టవ్ పెట్టి వంటచేస్తుంది.
అదేం చూశారు! ఆ పక్కనావిడ అట్లుపోస్తు అమ్ముతుంది!
అవును పాపం. ఆవిడది ప్రభుత్వ ఉద్యోగం కాదుగదా! ఏ రోజు పని చేయక పోతే ఆ రోజు ఇల్లు గడవదుగదా!
అరె! ఉద్యోగం అనగా గుర్తుకొచ్చింది. టైం పదిదాటింది . ఈ క్యూలు నుండి బయటపడేసరికి ఎంత టైం పడుతుందో ఆఫీసర్‌కి ఫోన్ చేయండి! అని సెల్‌ఫోన్ తీసి ఆఫీసర్ నెంబర్ డయల్ చేసాడు.



*శ్రీశ్రీ తన స్పృహణీయ సాహితీ సమరంతో, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసమే పోరాటం జరిపాడు.*

- వరవరరావు

అటునుండి ఆఫీసర్ లిఫ్ట్ చేయటంతో

నమస్తే సార్! నేను రాములుని. ఈ రోజు ఆఫీస్‌కి రాలేను. సూపర్ ఫైన్ బియ్యం కోసం సూపర్ బజార్ క్యూలో నిలబడ్డాను అన్నాడు.

ఏ సెంటర్‌లో నిలబడ్డావు! అన్నాడు

మా ఇంటి దగ్గర వున్న బ్రాంచిదగ్గర...

అలాగా! ముందున్నావా? వెనకున్నావా!

మధ్యలో వున్నాను? ఎందుకడుగుతున్నారు

పిచ్చాడా! నేను కాస్త ముందున్నాను 'క్యూ'లో...

అయినా వెధవది గుర్రుపెట్టి నిద్రపోకపోతే తెల్లారగట్ల లేచిరావొచ్చుగదా!

ఎప్పుడైతే ఏంటి లెండి! పదవుతున్నా ఇంకా తాళాలు కూడా తీయలేదు.

బియ్యధర రు 40/లు అయింది. రు 20/లు పెట్టి నాసికరం బియ్యం ఇచ్చినా కొనుక్కుపోతారు జనం అని పాలకులు, మిల్లర్లు లాలూచిపడి ఇలా మన బలహీనతలతో ఆడుకుంటున్నారు.

అన్నీ తెలిసి మీరెలా వచ్చారు.

నేనెక్కడ వచ్చాను. చేతిలో సంచిపెట్టి తరిమింది మా ఆవిడ తప్పలేదుమరి.

అంతేనండి! ఎక్కడ ఉచితం అన్నా...చౌక అన్నా పడిపోతారు ఈ ఆడాళ్లు.

నాదీ మీ కేసే నా భార్య పోరుపడలేకవచ్చాను.

మాష్టారు! అగ్గిపెట్టివుందా! వెనక వ్యక్తి అడిగాడు.

ఇప్పుడు అగ్గిపెట్టె దేనికయ్యా!

ఆ...పెట్రోల్ పోసుకుని అంటించు కుందామని! అగ్గిపెట్టె ఎందుకడుగుతారో కూడా తెలియకుండా వస్తారు మా ప్రాణాలకి...

నేనెలా వస్తే నీకెందుకయ్యా!

అంతేలే! ఇంతకి వుందా! లేదా!

చూడుబాబు! నువు అగ్గిపెట్టె ఎందుకడిగావో నా కర్థమైంది. సిగరెట్ తగలెయ్యడానికి. నువు సిగరెట్ కాల్చి నిన్ను కాల్చుకోవటమేకాక చుట్టుపక్కల వాళ్లని కాలుస్తున్నావు!

నీతులు చాల్లే ! అందరు చెపుతారు.

నా దగ్గర లేదయ్యా!

ఈ ముక్కముందే చెప్పి ఏడవచ్చుగదా! వెధవ బిల్డప్.

అయ్యా! మీ వాదన తర్వాత! ముందుకి నడవండి! ఏమిటో 'క్యూ' అంగుళం కూడా కదలటంలేదు.

ఏటి బాబు! చూత్తంటె గొప్పోళ్లు నాగున్నారు. మీరు కూడా ఈ బియ్యానికి రావాలా! మేము చూడటానికి అలాకనిపిస్తాంకాని మాకంటె మీ పనే బెటర్? మీరు ఇంట్లో ఎంత మంది వుంటే అంత మంది కష్టపడతారు. ఉన్నదానిలో తృప్తిగా తిని హాయిగా నిద్రపోతారు. మాకయితే వెధవ ఆలోచనలతో నిద్రపట్టదు. ఒక్కడు సంపాదించాలి. పదిమంది తినాలి. చేసిందేదో తింటారా! ఒక్కొక్కరికి ఒక్కో వంటకం అన్నాడు రామారావు.

ఎన్నైనా వండుకుంటారు బాబు! మీకు పెభుత్వం వేలకి వేలు జీతాలిస్తుంది. పైగా మాలాంటోళ్లని పీడించి లంచాలు మేత్తారు. అన్నాడు.

పిచ్చోడా! లంచాలు వచ్చే ఉద్యోగాలు కొందరికే వుంటాయి. అన్ని ఆఫీసులకి ఆ సౌకర్యాలుండవు.

ఏటి బాబు! తమరుసెప్పేది. నా నమ్మలేకుండాను. అదేదో పంతుళ్ల ఉద్దోగాలకయితే రావంట కాని... మీకేటి బాబు! అన్నాడు.

మా కంటే ఆ ఉపాధ్యాయులే నయం. అటు జీతాలువస్తాయి. ప్రైవేటులు పెట్టి వేలు సంపాయిస్తారు అన్నాడు.

అవును బాబూ! నాకో సందేహం. ఆ పంతుళ్లు గూడ పెభుత్వ ఉద్దోగ్యులే గందా! మరి వాళ్ల పిల్లలని మాత్రం ఇంగిలీసు కాన్వెంట్‌లకి, ప్రైవేట్ కళాశాలలకి పంపుతారు. కాని మమ్మల్ని మాత్రం మాపిల్ల వాలని వాళ్ల ఇస్కూలికి పంపమంటారు. ఇదేం న్యాయం బాబు! తమరుసెప్పండి! అదేదో 'బడిబాట' అంట. ఇల్లు ఇల్లు తిరుగుతుండారు. మొన్న మా పేట కొచ్చారు బాబు. అందరు వాళ్ల మొహాన్నే తలుపులేసారు. కొంతమందయితే మొహం మీదే కడిగేసారు. ఒక్కడు మాట్లాడితే ఒట్టు. కాని బాబు! నాయకులు మహా తెలివిగల వాళ్లు. ఓట్లడుక్కోటానికి వచ్చినపుడు అవిచేస్తాం. ఇవి చేత్తాం అని, ఎన్నో సెప్పారు. పెబుత్వం మళ్లీ వాళ్లదేవుందికదా! ఇంటికి ముప్పయి కిలోల లెఖ్ఖ బియ్యం ఇత్తామనిచెప్పి. ఇప్పుడిగో ఇలా అమ్మిత్తన్నారు. వాళ్లకి పెజలంటే మాసెడ్డ అభిమానంలే! ఇపుడు వాళ్ల పనయిపోనాది. మళ్లీ అయిదేళ్ల దాకా మన అవసరం వుండదు. అయినా మీకు వరాలు గుప్పెస్తుండాడు గందా! ఉద్యమాలు సేయండి! కాని బాబు మీ జీతాల కోసం ఇంక్రిమెంట్లకోసం కాకుండా...మా లాంటోళ్ల కోసం కూడ సెయ్యండి బాబు!

పిచ్చోడా! లంచాలు వచ్చే ఉద్యోగాలు కొందరికే వుంటాయి. అన్ని ఆఫీసులకి ఆ సౌకర్యాలుండవు. ఏటి బాబు! తమరుసెప్పేది. నా నమ్మలేకుండాను. అదేదో పంతుళ్ల ఉద్దోగాలకయితే రావంట కాని... మీకేటి బాబు! అన్నాడు. మా కంటే ఆ ఉపాధ్యాయులే నయం. అటు జీతాలువస్తాయి. ప్రైవేటులు పెట్టి వేలు సంపాయిస్తారు అన్నాడు. అవును బాబూ! నాకో సందేహం. ఆ పంతుళ్లు గూడ పెభుత్వ ఉద్దోగ్యులే గందా! మరి వాళ్ల పిల్లలని మాత్రం ఇంగిలీసు కాన్వెంట్‌లకి, ప్రైవేట్ కళాశాలలకి పంపుతారు.

ఇలా చక్కగా చెప్పావు! ఇంతకినీపేరేంటో అడిగితే రంగయ్య బాబు అన్నాడు

చూడు రంగయ్యా! ఉద్యమాలనేవి ఎవరి స్వంతం కాదు! ఎవరైనా చెయొచ్చు. ఉదాహరణకి నీలాంటి వాళ్లు పదిమంది కలిసి ఒక సంఘం

శ్రీశ్రీ వదిలివెళ్లిన సాహితీ సంపద, తెలుగు సాహిత్య చరిత్రలో అమరమైపోతుంది.

\- నిఖిలేశ్వర్

స్థాపించుకోవచ్చు. ఆ సంఘం ద్వారా మీకున్న సమస్యలను అధికారులకు తెలియపరచి, ఫలానా తేదీలోపల పరిష్కారం చేయమని, పరిష్కారం కాకపోతే సమ్మెచేస్తామని హెచ్చరించవచ్చు. ఇవాళ ఎన్నో సంఘాలు ఉదా సీనంగా వ్యవహరిస్తున్నాయి. ఎవరికి వారు ఉరుకుల పరుగుల జీవితంలో వారి వారి స్వార్థం చూసుకుంటు మనం బాగుంటే చాలులే ఎదుటివాడు ఎలా పోతే మనకేంటి అని యంత్రాల్లా బతికేస్తున్నారు. ఉద్యమకారులు కూడా నీరుకారి పోతున్నారు. ఏదో సంఘటన జరిగినపుడు మాత్రమే నాలుగు స్టేట్‌మెంట్‌లు పారేసి చేతులు దులుపుకుంటున్నారు. అందుకే పాలకులు పేద, మధ్యతరగతి జీవితాలతో ఆడుకుంటున్నారు. అప్పుడో సారి గల్ఫ్ యుద్ధం వస్తే ఇచట వ్యాపారులు నూనె బ్లాకు చేసారు. పాలకులు కంటి తుడుపు చర్యగా షాపులలో కుటుంబానికి కిలోనూనె ఇప్పించారు. వేలం వెర్రిగా జనాలు గంటల తరబడి 'క్యూ' లలో నించొని కిలోనూనె కోసం పడిగాపులు పడ్డారు. అసలిదంతా అవసరమా! ఏం మంచి నూనె లేకపోతే చచ్చి పోతామా! ఇక్కడ మన ప్రజల బలహీనత ఏమంటే ఏ వస్తువయితే దొరకదో, దాని మీద వ్యామోహం ఎక్కువ. ఇపుడు బియ్యం సంగతి చూడు. సూపర్ ఫైన్ అంటున్నారు కాని అసలు ఆ బియ్యం ఎలా ఉంటాయో ఎవడూ ఆలోచించడు. మార్కెట్‌లో క్వాలిటీ బియ్యం ధర రు 40/లు అదే సూపర్ బజార్‌లలో ప్రభుత్వం సూపర్ ఫైన్ కిలో రు 20/లకి అమ్మి స్తుంది. కేవలం కుటుంబానికి పదికిలోలు.

పిచ్చోడా! లంచాలు వచ్చే ఉద్యోగాలు కొందరికే వుంటాయి. అన్ని ఆఫీసులకి ఆ సౌకర్యాలుండవు. ఏటి బాబు! తమరుసెప్పేది. నా నమ్మలేకుండాను. అదేదో పంతుళ్ల ఉద్దోగాలకయితే రావంట కాని... మీకేటి బాబు! అన్నాడు. మా కంటే ఆ ఉపాధ్యాయులే నయం. అటు జీతాలువస్తాయి. ప్రైవేటులు పెట్టి వేలు సంపాయిస్తారు అన్నాడు.

అవును బాబూ! నాకో సందేహం. ఆ పంతుళ్లు గూడ పెభుత్వ ఉద్దోగ్యులే గందా! మరి వాళ్ల పిల్లలని మాత్రం ఇంగిలీసు కాన్వెంట్‌లకి, ప్రైవేట్ కళాశాలలకి పంపుతారు.

అసలు ఒక కుటుం బానికి 10 కిలోలు బియ్యం ఎలా సరిపోతాయి. అని ఎవరూ ఆలోచించరు. ఎన్నికలకి ముందు నాయకులు ఎన్నో చెప్పారు. అధికార పార్టీవారు. రెండు రూపాయల బియ్యం కుటుంబానికి 30 కిలోలు ఇస్తామన్నారు. ఇంకా ఎన్నోవాగ్దానాలు చేసారు. జనం వోట్లేసి తిరిగి వాళ్లకే అధికారం ఇచ్చారు. గెలిచాక రేషన్ షాపులో పప్పు, నూనె, పంచదార కట్ చేస్తారు. బియ్యం కూడా ఎవరికి సరిగా ఇవ్వటం లేదు. ఇపుడు ఈ సూపర్ ఫైన్ సూపర్ బజార్‌లో పథకం పెట్టారు. ఇది ఎన్నాళ్లుంటుందో పాలకులకే తెలియాలి. ఏదిఏమైనా మనం తిరిగి 200 ఏళ్ల వెనక్కి వెళ్లిపోతు న్నాం. అయినా తెల్లోడి పాలనే బాగుందని మన పెద్దలు చెపుతు వుంటారు. వాడికి అధికార వ్యామోహమే కాని రేట్లు బాగానే వుండేవట. ఏది కావాలన్నా సమృద్ధిగా దొరికేదట.

అవును బాబు! గట్లయితే మనం మళ్లీ సొరాజ్యం కోసం పోరాటం చేయక తప్పదేమో! ఏమైనాబాబు ఈ సూఫర్ ఫైన్ బియ్యం సూపర్ బజార్‌లు బాగుపడటానికి, నాయకులు దుడ్లు మింగటానికి మన లాంటోళ్ల నెత్తిన భలే భలేగా సూపర్‌గా టోపీ పెడుతుండ్రు పాలకులు. అన్నాడు రంగయ్య నవ్వుతూ. అవును...జనం వెళ్లిపోతున్నారు. ఏమైంది మాస్టారు అని ముందున్న వ్యక్తిని అడిగాడు రామారావు.

ఏంవుంటుంది! మామూలే చౌకదుకాణంలో లాగే స్టాకు లేదు అనే బోర్డ్ వేలాడ దీశారు.

హతవిధి! సూపర్ ఫైన్ ఎంతపనిచేసింది.

## గడియారానికి కోట్ల ఖర్చు...?

అదృశ్యమయ్యే శక్తి దేవుళ్లకు, వీరులకు, ఋషులకు మాత్రమే సాధ్యమయిందని మనం కథల్లో, నాటకాల్లో చూశాం. హారీపోటర్ లాంటి సినిమాల్లో అప్పటికప్పుడే అదృశ్యమైపోతూంటారు. అదృశ్యమైపోయి కనిపించకుండా తిరుగుతారు. ఆధునిక సాంకేతిక శాస్త్రాలు ఎన్నో సంవత్సరాలుగా మనుష్యుల్ని వస్తువుల్ని మాయం చేయగల పరికరాల కోసం అన్వేషిస్తూనే వున్నారు.

తాజాగా ఇంగ్లాండులోని శాల్‌ఫోర్ట్ యూనివర్సిటీ ఈ విషయంపై సమగ్రంగా ఎంతో పరిశోధనను ప్రారంభించింది. ఇందుకు అక్కడి ప్రభుత్వం దాదాపు ఒక మిలియన్ పౌండ్లు దాకా మంజూరు చేసింది. ఈడబ్బుతో మనిషిని, వస్తువులని అదృశ్యం చేసే సాంకేతిక విజ్ఞానాన్ని కనిపెట్టమని యూని వర్సిటీవారికి చెప్పారు. ఒక వస్తువుపై పడిన కాంతి పరావర్తనం చెంది మన కంటిమీద పడటం ద్వారా ఆ వస్తువు మనకు కనిపిస్తుంది. ఆ వస్తువు కనిపించకుండా చేయాలంటే దానిపై ప్రసరించే కాంతిని పక్క దిశకు వంచాలి. ఇప్పుడు పరిశోధకులు చేస్తున్నది అలాంటి ప్రయత్నమే. ఎలాంటి వస్తువుపైనైనా భారీ అయస్కాంత క్షేత్రం ఏర్పరచటం ద్వారా ఆ వస్తువుపై పడే కాంతిని దారి మళ్లించవచ్చని ఒక అంచనా...! తాజాగా కనిపెట్టిన 'మేటా-మెటీరియల్స్' అను అతి సూక్ష్మమైన పదార్థం కాంతిని తన ద్వారా ప్రసరింపజేసే శక్తిని కలిగివుండడం శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు ఆనందాన్ని కలిగిస్తుంది. వెంట్రుకలో వెయ్యోవంతు సన్నగావుండే 'మేటా- మెటీరియల్స్' ద్వారా తయారుచేఖసిన దుస్తులు తొడుక్కున్న మనిషి పాక్షికంగా అదృశ్యం కావడం జపాన్ వాసులు నిరూపించారు.

ఏమైనా ఇంకో పది ఇరవై ఏళ్లలో మామూలు బట్టలాగే అదృశ్య బట్టలు కూడా దొరికినా ఆశ్చర్య పోనక్కరలేదు అన్నట్లు ప్రఖ్యాత సైన్సు రచయిత హెచ్. జి.వెల్స్ 1897 వ సం॥లో వ్రాసిన "ది ఇన్ విసిబుల్ మ్యాన్" అనే నవలను వీలైతే చదవండి. చాలా బావుంటుంది. ఇలా దినదిన ప్రవర్థమానమ వుతూ అసాధ్యాలను సుసాధ్యాలుగా చేస్తూండడం విస్మయాన్ని కలిగిస్తోంది కదూ...!

ఆధునిక సాహితీ యుగకర్త శ్రీశ్రీ. నిజమైన నవయుగ వైతాళికుడు, వచన కవితలలోనూ, లయబద్ధమైన పద్యాలలోనూ, మామూలుగా మాట్లాడుకునే తెలుగు భాష వాడిన మహాకవి శ్రీశ్రీ.

- ఆక్స్‌ఫర్డ్ పరిశోధకులు